రేణిగుంటకు 3 మైళ్ళ దూరంలో పాపాలా యను పేట అనే గ్రామం ఉన్నది. ఆ గ్రామంలో జాతీయ ప్రధాన వృత్తిపూసలు తయారు చేయడమే. అవాడిగా అక్కడి అని పుటీర పరిశ్రమగా ఉంటున్నది. అక్కడి నుంచి, దేశం అన్ని ప్రాంతాలకు పూసలు ఎగుమతి అవుతుంటేవి. కాని తుదుమధ్య పూసలు అంతగా అంటగా, కాయ్యాంగా లేకపోవడం వల్ల, వ్యాపారం మందంగా ఉన్నది. అందుచే ప్రభుత్వం యీ పరిశ్రమకు సహాయ పడేందుకు శిక్షణ కేంద్రం నెలకొల్పవలసిందిగా కోరింది. స్వ. వి.

## గ్రామోద్యోగుల కోర్కెలు

మండపేట, సెప్టెంబరు 7: గ్రామోద్యోగస్తులకు సుదర్శనోపేక్ష కాలవారితో సందర్భపడుతున్న ఇబ్బందులను తొలగించుటకు ప్రొహిబిషన్ కమిటీలో గ్రామోద్యోగస్తులలో ఒకరివిధంగా యేర్పాటు చేయాలని, పర్మిషను తప్పాలుబిల్లులు, ఇతర పేపరుపని పట్టలు చేయాలని, యస్. టి. ఓ. ల పిల్లలకు పరీక్షలో తమ పిల్లలకు కూడా విద్యా సౌకర్యాలు కలిగించాలని మండపేట తాలూకా గ్రామోద్యోగీయుల సంఘములో తీర్మానించారు.

ఎస్టేటు గ్రామాధికారులకు ఇచ్చిన కమీషనును ప్రభుత్వం కాలు తిరిగి పనులు చేసేవారు. కనుక పనిని మొత్తాన్ని యిప్పించాలని కోరారు. ఈ క్రింది వారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు. శ్రీయుతులు పి. హెచ్. శేషపతిరావు (అధ్యక్షుడు) వి. శేషగిరిరావు, వి. వెంకటరత్నం, పి. నీలాచలం టి. ఎ. పి. కార్యదర్శి కాయగారావు, డి. శేషాచలం, ఖజాంచి కాసేశ్వరశర్మ, యస్. మలియపిరాజు, వి. సత్యనారాయణ, పి. హెచ్. వెంకటేశ్వరరావుగారలు.

## ప్రజాసోషలిస్టుపార్టీ సత్యాగ్రహం

### సహాయ కార్యదర్శి వివరణ

కర్నూలు, సెప్టెంబరు 18: కరివిన సత్యాగ్రహాన్ని విరమించుకొనే విషయం గురించి ప్రజాసోషలిస్టుపార్టీలో చిస్తున్నదని కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలు సరికావని ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ సహాయ కార్యదర్శి ఎ. రత్నధర్ గారు ఒక ప్రకటన చేస్తున్నారు.

ప్రజాసోషలిస్టు పార్టీకోరికి లన్నింటికీ అనగా తుంగభద్ర నైరుతి కుడి కాలువ పథకాన్ని 1947 నుంచి అమలు జరిపే పేలు కలిపించడానికి, ఎస్టేట్ భూములు రద్దు చట్టంలోని ఎస్టేట్ అనే పదాన్ని పునర్నిర్వచించడానికి కనీస కనీం పు జీతాన్ని నిస్తుతగా నిర్ణయించడానికి, ప్రభుత్వం అంగీకరించి తేలప్ప సత్యాగ్రహం ఆపివేయబడినది అయిన త

## గోవాలో సేనలకై రోజుకు లక్ష ఖర్చు

### ముస్లిం, క్రైస్తవ ప్రజలలో దుష్ప్రచారం

బొంబాయి, సెప్టెంబరు 18: ఇండియాలోని పోర్చుగీసు బలగాలలో దింపిన సేనలకోసం పోర్చుగీసు ప్రభుత్వం రోజుకు లక్ష రూపాయలు ఖర్చు చేస్తున్నదని అతి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

నిజంగానే పోర్చుగల్‌కి ఇంతఖర్చు చేయడానికి తాహతు ఉందా లేదా అనే, మరోక రాజ్యం ఎదిగా రెండవక ఉండి మద్దతు ఇస్తున్నదా అని ప్రజలలో అనుమానాలు బయలుదేరాయి.

వాస్తవానికి, ఇంత ఖర్చుతో ఇక్కడ నిలిపిన ఈ సేనలతో ప్రజలని హడలకొట్టి, పెద్ద యుద్ధం ముంచుకువచ్చి పడిందని చెంతే లేపిందడంతోనే పోర్చుగీసు అధికారులు వా వా మాడావడి చేస్తున్నారు.

ఈ వదంతులు పదేపదే పన్నిన పత్రికలలో ప్రదర్శిస్తున్నారు. తీలులూ, లారీలూ, బూటుకాళ్ల సైనికులూ అటే పనిగా రోడ్లన్నీ పండి కొంపలు ముంచకపోతున్నట్లు తిరిగేస్తున్నారట.

ఇది ఇలా ఉండగా, పలపలలోని ప్రజలలో విభేదాలు రేపడానికి అధికారులు సమకూడి పన్నుతులు ప్రయోగిస్తున్నారు.

గోవా ఇండియాలో చేరిన క్రైస్తవులనూ కూల్చివేసి, కృష్ణపలయాలు కడతారని క్రైస్తవ మతస్థులకి ప్రబోధించి మతసమ్మేళనాలు ప్రయత్నించడం చాలా రోజులనుంచీ పాటిస్తున్న వ్యవహారమే. ఇప్పుడు ముస్లింలకు హిందువులకి చీలికలు రేపడానికి ప్రయత్నిస్తున్నారట. హిందువులని ఉద్యోగాలనుంచి తీసిపారేయడం ముస్లింలని దగ్గరకుతీసి పెద్ద పెద్ద పదవులిచ్చి, మంచి చేసుకుని ప్రచారాలు చెయ్యడం మొదలెట్టారట. తూరుపు ప్రాంతాలలో పోర్చుగీసులు అనుకున్నట్టు అవటంలేదు పరిగడా, మొత్తం మీద ప్రజలందరికీ పోర్చుగీసుల సమనీతి, బాల్జీ శోరణీయాన్ని అసహ్యత పుట్టకొచ్చింది. వాళ్ళ దౌర్జన్యాలు దూసి దూసి వివరించుకుంటున్నారు. అయినప్పటికీ పోర్చుగీసులు ఇంకా మొండి ప్రయత్నాలు చేస్తుంటే ఉన్నారు. గోవా దయూదామన్లలో సేనలను మోహరిస్తుంటే ఉన్నారు. పలపలను నిలువు కోడానికి వా వా అంటూలా పడుతుంటే ఉన్నారు. ఇదంతా చూస్తూంటే, పలపలని విముక్తి అయ్యేదాకా పిల్లప్రతిపుటేంద్రడానికి నిశ్చయించుకున్నారన్నది నిశ్చయిస్తుంది.

## తెరెఖోల్ సత్యాగ్రహం

### బెల్గాంనుంచి గోవన్ వలంటీర్ల ప్రయాణం

బెల్గాం, సెప్టెంబరు 12: సెప్టెంబరు 16 న ప్రారంభం కాబోతున్న తెరెఖోల్ సత్యాగ్రహ యాత్రలో పాల్గొనే నిమిత్తం 18 నుంచి గోవా జాంటీర్లు నేడు బెల్గాంనుంచి బయలుదేరి వెళ్ళారు.

ఈ సత్యాగ్రహం అశోకుడు ప్రారంభం అవుతుందనిగమిరూపంలో గోవా జాతీయకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కిటార్ అల్వార్స్ ప్రకటించివున్నారు.

ఈ తెరెఖోల్ అనే "ఘూర్జీపం" కిరోడాకు బాగ్లు మైళ్ళ దూరంలో వుంది. గోవాకుంచి దీన్ని ఒక చిన్న నది వేరుచేస్తున్నది.

## చైనా చిత్రకళా ప్రదర్శనం

### శ్రీ వి. వి. రాజమన్నార్‌చే ప్రారంభోత్సవం

మద్రాసు, సెప్టెంబరు 18: భారత సైనికుల పోస్టుల సంఘం వారు ఏర్పాటుచేసిన చైనా చిత్రకళా ప్రదర్శనము శ్రీ వి. వి. రాజమన్నార్ గారు నిన్న మ్యూజియంలో ప్రారంభోత్సవం జరుపుతూ, యిట్టి కళాప్రదర్శనాలు సంస్కృతిక రాయబారాలు ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలు పెంపొందించుటకును ప్రపంచంలో శాంతి నెలకొల్పుటకును పనోయ్యపడతాయని అన్నారు.

చైనా రాయబారి జనరల్ యూ అన్ చెంగ్ కూడ గారు కూడా యీ సందర్భముగ పాల్గొనారు.

డా॥ యస్. టి. వరదరాజన్‌గారు స్వాగత మొసగారు.

ఈ సభకు డా॥ కె. వి. రెడ్డియస్ గారు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజమన్నారుగారు చిత్రకళా ప్రదర్శనమును ప్రారంభించబోతూ చైనా భారతదేశాల మధ్య అనాదిగుండి సాంస్కృతిక సంబంధాలున్నాయని, యీ దేశాలమధ్య పోటీ భావం యింకా విశేషంగా పెంపొందాలనీ భారతీయ కళాప్రదర్శనములు చైనాలోను ఆ దేశం చిత్రకళా సాంస్కృతిక ప్రదర్శనాలు యీ దేశాలలోను తరుచు జరుగుటకు ప్రయత్నించగలవని సూచించారు.

---

బొంబాయి, సెప్టెంబరు 12. ఎయిర్ కార్పొరేషన్ ఉద్యోగస్థుల సంఘం నేడు సమ్మె చేయనున్నట్టు సెప్టెంబరు 24 కాదు సర్వీసు సమిటి తీసుకున్నట్టు అమ్మకపోతే ప్రకటిస్తామని, దేశం అంతటా ఆకస్మికంగా పాటించాలని తీర్మానించింది.

## వరదల కంట్రోల్‌కు కేంద్ర ప్రభుత్వ కృషి

### లోక్ సభలో ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: వరద నివారణ కార్యాలు పదిరాష్ట్రాలలోనూ, బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థికాధి సహాయాలు చేయటంలోనూ కేంద్ర ప్రభుత్వం చేసిన పనిని లోక్ సభ నేడామోదించింది.

జిల్లాలో వరదలవల్ల ఏర్పడిన దుస్థితి గురించి, నీటి పారుదల శాఖ మంత్రి సర్దారీలాల్ ఎంద ప్రతిపాదనపై శనివారంనాడు వాలుగు గంటలసేపు చర్చించిన ఈ సభ నేడు ఈ విధంగా, ఎ. పి. సిన్హా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది. ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రతిపాదించిన ఒక సవరణను తిరస్కరించింది.

## బీహారు వరదలు: కిద్వాయ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: రాజ్యసభలో గత వారం బీహారు వరదలపై తమ ప్రసంగం పొరపాటుగా అర్థం చేసుకోబడింది అని పార్టీ మంత్రి కిద్వాయ్ నేడు రాజ్యసభలో ప్రశ్నల సమయంలో చెప్పారు.

"నష్టమేమీ జరగలేదని నేనంలేదు ఈ ఏడాది ఉత్పత్తి అయిన పదుకు దేశావసరాలకు మించి వున్నదనే నేను చెప్పింది. జిల్లాలో ఆహార పరిస్థితి మరీ అధ్వాన్నమైనదన్న కొందరి పత్రికల అభిప్రాయాన్ని నేను తప్పుకోను" అని శ్రీ కిద్వాయ్ వివరించారు

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ కిద్వాయ్ పాకిస్తాన్ భారతదేశాలని చెరించవలసివున్నారు. రు. 2.27 కోట్లు, లెక్కల పద్దులూ, పుస్తకాల ప్రత్యుత్తరాలు జరిగిన తరువాత 1.94 కోట్లకు తగ్గించుకుందని చెప్పారు.

గోధుమల నిలువలకి గాను పాకిస్తాన్ చెల్లించవలసిన బకాయి విషయమై ఇంతవరకు జవాబు రాలేదని శ్రీ మహంతి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

## ప్రపంచ విమాన సంస్థ విరాళం

బొంబాయి, సెప్టెంబరు 10: ప్రధాని వరదబాధ నివారణ నిధికి ప్రపంచ విమానయాన సంస్థ (టి. డబ్ల్యు. ఎ.) వ్యవహారపనుల తరపున, ఉద్యోగుల తరపున రూ. 4,500 లకు ఒక చెక్కును రాయి రంజిత్ రాయిగారు (ఉత్తర ఇండియా టిల్ సేవలు) ప్రధాని నెహ్రూకు సమర్పించారు.

బాలాఘాట్ ఖండాలలో 21 జిల్లాల మీద పంపిన ఉద్యోగులు విస్తరించి యున్నారు. వారందరూ భారతదేశంలోని వరద బాధితుల కష్టాలకు జాలి గాలి ఈ విరాళానికి దండాలు చేశారు.

కోకో, కెనిబాలోని రెడ్ క్రాస్ సంఘాల పంపిన టన్నుల కొద్దీ వైద్య పరికరాలను, తదితర సహాయ పరికరాలను ఈ విమాన సంస్థవారు ఇటీవలే దిల్లీ ఏమీ పుష్పగోపురంగా చేసి ఉచితంగా ఇండియాకు చేరవేశారు.

## ఇండోనీషియా ప్రధాని ఢిల్లీ ప్రయాణం

### 5 రోజులు నెహ్రూతో చర్చలుజరిపే ఏర్పాటు

జకార్తా, సెప్టెంబరు 18: ఇండోనీషియా ప్రధాని డా॥ అలీ సాస్త్రామిజోయో తన 21 న బయలుదేరి ఢిల్లీ వెడుతున్నట్లు ఇవ్వాళ అధికారికంగా ప్రకటించారు. వీరు ఢిల్లీలో 5 రోజులుంటారు. భారతప్రధాని నెహ్రూతో ఆసియా దేశాల అవలంబించవలసిన విధానాలగురించి చర్చిస్తారు. అన్నయాసియా సమస్యే కాకుండా ఒకటిగా ఇండోచీనా సమస్యలగురించి కూడా వారిద్దరూ కూలూడ వచ్చునని విదేశాంగశాఖలో ఆశిస్తారు. ఉపరాష్ట్రపతి హాట్టా, విదేశాంగ శాఖాధికారి స్వాకోస్వో విద్యా ప్రణోతో అన్నారు. ఈయన, ఢిల్లీలోని ఇండోనీషియా రాయబారి లాంబ్రస్ పాలార్ కూడా వారితో వెడతారు.

డాక్టర్ ఆర్. రిరిగ జకార్తా వచ్చేలోగా 28, 29 తేదీలమధ్య రంగూన్ వెళ్లి ఆసియా ప్రధానులని కలుసుకొని మాట్లాడతారు. ఆసియా, ఆఫ్రికా సమావేశాలకి సన్నాహాలు చేయటం కూడా ఈ ప్రయాణానికి కలవని స్వాకోస్వో అన్నారు. ఆసియా ఆఫ్రికా సమావేశాలకి ముందే అన్నయాసియా ప్రధానుల సమావేశం మరొకటి జరగటం దుష్పాస్యాంకాదని అయన అన్నారు.

## దేశంలో సబ్సిడీల వాడకం

### చాలా తక్కువని లోక్ సభలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: సబ్సిడీలు భారతదేశంలో యితర దేశాలకంటే చాలా తక్కువనీ, జిల్లాలో ఈ పరిశ్రమలకు చెందినవారు కూడా వృత్తిచేసేది సుమారు 88 శాతంనుంచి 87 శాతం మన్నులకు మాత్రమేనని, కుటీర పరిశ్రమలద్వారా తయారయ్యేవి 30 శాతం మన్నులనీ, వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి లోక్ సభలో నేడు శ్రీ జి. పి. శర్మకు చెప్పారు.

## కాశ్మీరులో అమెరికన్ పరిశీలకులు

### ఉపసంహరణకు సమితి కార్యదర్శి సమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 కాశ్మీరులో వున్న సమితి పరిశీలక బృందంలోని అమెరికన్ పరిశీలకులను ఉపసంహరించడానికి సమితి ప్రధాన కార్యదర్శి అంగీకరించినట్లు ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో శ్రీమతి కాంతేశ్వరి సిన్హాకు చెప్పారు. మొత్తం 72 మందిలోను 8 గురు మాత్రమే అమెరికన్లని, మిగిలిన ఇందులో ముగ్గురు సైనికోద్యోగులు, ఇద్దరు పౌర పోలీసులనీ, శ్రీ ఎ. కె. చాందా వివరించారు.

## కొరియా ఖైదీలు

భారత దేశానికి గొప్పగా పంపిన కొరియా ఖైదీలలో 58 మంది యుద్ధానికు, ఒకరు చిన్నగా కొరియాకు, ఒకరు చైనాకు వెళ్ళదలచినట్లు తమ అభిప్రాయాలు వెల్లడి చేశారనీ, భారతదేశంలో వుండదలచిన 38 గురు కొరియన్ ఖైదీలకు రక్షణశాఖ ఏర్పరచిన శిక్షణ కేంద్రాలలో శిక్షణ యివ్వబడుతున్నదనీ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. కె. చాందా నేడు లోక్ సభలో ఒక పశ్నకు సమాధానంగా చెప్పారు

## జపాన్‌తో సాంకేతిక సహకారం

జపాన్, భారతదేశాల మధ్య పారిశ్రామిక సహకారం అప్పందం త్వరలో ఖరారు కావచ్చునని కలదనీ వివరాలు విడ్డం కాలేదనీ శ్రీ చాందా నేడు లోక్ సభలో చెప్పారు.

## తూర్పు బెంగాల్‌నుంచి వలస

శ్రీ కృష్ణమాచారి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చాందా, తూర్పు బెంగాల్ లో అధిక సంఖ్యాకులు పెద్ద ఇబ్బందులవల్ల వెళ్లిపోతున్నారనీ, ఆర్థిక కష్టాల వల్లనే కాదు ఈ ఏడాది మొదటి 7 నెలలలో సెలకుర్ లేక 6 వేలమంది పశ్చిమ బెంగాల్‌కు తరలి వచ్చారని తెలియజేశారు.

## పరిశ్రమలద్వారా దారిద్ర్య నిర్మూలనం

### శ్రీ బి. యం. బిర్లా ఉద్ఘాటన

బొంబాయి, సెప్టెంబరు 11: ప్రజల జీవనప్రమాణం పెంచాలన్నా, దారిద్ర్యం నిర్మూలించాలన్నా పరిశ్రమలే సత్యంతరమని భారతీయ వాణిజ్య సంఘాల పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. యం. బిర్లా నేడు వ్యాపార విషయాలపై లండన్ బయలుదేరుతూ ఇచట అన్నారు.

శ్రీ బిర్లా జర్మనీ, అమెరికా, కెనడాలకు వెళ్ళనున్నారు. విదేశీ పెట్టుబడులగురించి భారత ప్రభుత్వ భారతీయ పన్నులు పైకమిని తాము విదేశీ వాణిజ్య సంఘాల ప్రతినిధులకు వివరిస్తామని శ్రీ బిర్లా చెప్పారు.

ఆర్థిక సమీక్ష సుస్థిరం చేసుకోవడానికి భారతదేశం పరిశ్రమలు చేయాలని తమ పైకి చేరే స్వాతంత్ర్యం అధారపడగలదని శ్రీ బిర్లా అన్నారు.

అభివృద్ధి ఖరీదుకొద్దీగా యివ్వాలనీ, పెట్టుబడి నిల్వలు ఎక్కువ పుపయోగించాలనీ-ప్రస్తుతి ఎగుమతులనుంచి ఆర్జించిన మొత్తాని భవిష్యత్తుకి వినియోగించాలనీ (యిదేవిధంగా కొనసాగితే) విదేశీ పెట్టుబడిని కూడా ఆకర్షించే విషయం పరిశీలించాలనీ, ఈయా మార్గాలద్వారా ఆర్థికాభివృద్ధి జరగగలదనీ చెప్పారు.

## అనాయాస మరణాలకు వైద్యుల తోడ్పాటు

లండన్, సెప్టెంబరు 12. వ్యాధిబల్ల బాధ భరించలేనివారు, చేరులూరా ప్రాణాలు తీసుకునే సంఘటనలు బ్రిటన్‌లో ప్రబలిపోతున్నవని డాక్టర్ హారిక్ పదర్ లాండ్ అంటున్నారు.

లండన్‌లో జరిగిన రోయల్ కాళ్ళజ్ డాక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ వ్యాధిపీడితులకు బాధ కలిగించడంకోసం, జాలిబల్ల అనారోగ్యుల ప్రాణాలు తీసిన సంఘటనలగురించి కూడా కొందరు డాక్టర్లు చెప్పగా తాను విన్నానని చెప్పారు.

బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ కి చెందిన ప్రతినిధి ఒకరు కలుగజేసుకొని డా॥ పదర్ లాండ్ చెప్పేది నిజమేనని, అలాగే జరుగుతోందని, ఆయన పేర్కొన్న సంఘటనలను అయా రోగులకు తెలియకుండా సమాచారం మరొకటి యిచ్చి చేయడం అవసరమని వాదించారు.

ఈ సభలకు డా॥ పదర్ లాండ్ అంగీకరించి, తాను తప్పక యిచ్చి చేస్తానని మాట ఇచ్చారు.

(ఇండియా ప్రెస్ సర్వీస్)

## భారతీయ గాథలు

భారత, పాకిస్తాన్, దేశాలలోని కథలను కొన్నింటిని ఒక పుస్తకంగా చేర్చి రష్యన్ భాషలోకి అనువదించి పాపులర్ పబ్లిషింగ్ హౌస్ (విదేశ సాహిత్యశాఖ) ప్రచురించింది

ఇలా ప్రచురించిన పుస్తకాన్ని నేడు ప్రావ్దాలో సోవియట్ సమీక్షకుడొకడు ఎత్తి చూపించింది.

## "నెహ్రూ అధికారంలో వుండగా భారత దేశం కమ్యూనిస్టు వ్యతిరేక రక్షణమండలాల్లో చేరడంకల్ల"

### అమెరికన్ సెనెటర్ల సమక్షంలో రాయబారి ఎలెన్ వివరించిన విషయాలు

[శ్రీ పి. శ్రీ కృష్ణయ్య సర్వీస్]

వాషింగ్టన్, సెప్టెంబరు 12 "నెహ్రూ అధికారంలో వున్నంతవరకు భారతదేశం కమ్యూనిస్టు విరోధి సైనిక మండలాల్లో చేరదు. చైనావల్ల ఇండియా విధానంలో కొంత భయం, కొంత మెప్పుదల వుంది. పాకిస్తానికు అమెరికా ఆటం ఆయుధాలను ఇవ్వడంవల్ల భారత ప్రధాని విశ్వసిస్తున్నారు;" ఈ మాటలను ఇండియాలో అమెరికా రాయబారి జార్జి ఎలెన్ కొంతమంది అమెరికన్ సెనెట్ నాయకులతో మాట్లాడుతూ మనిలాసభ ప్రారంభంకాకముందు చెప్పారు.

సెనెటర్ ఎల్టన్ జాన్స్టన్ ఆయనతో "నీవు నెహ్రూతో మాట్లాడినప్పుడు అంటున్నావు; అయన ఏమన్నాడో తెలిసిన కాలక్షేపమేగదా?" అని రాయబారి ఎలెన్‌ను ప్రశ్నించాడు.

"అవును! అయన చాలా తెలివిగల వాడు! కొన్ని సందర్భాలలో అయన వాస్తవిక జ్ఞానానికి అతి ప్రగల్భంగా కన్పిస్తుంది. ఇట్లా చేశాడు, ఇంకా అనేక విషయాలలోనూ అయన తెలివి వ్యవహరించడం వుంది," అని ఎలెన్ జవాబు చెప్పారు.

"మనం పాకిస్తానుకు సైనికసహాయం చేస్తుంటే, ఈయన అభ్యంతరం చెప్పడానికి అసలు కారణం ఏమిటి?" అని సెనెటర్ స్మిత్ ప్రశ్నించాడు.

ఈ విషయాన్ని గ్రహించడానికి నాకు చాలాకాలం పట్టింది. ఇప్పుడు ఆ విషయం కొద్దిగా, కొద్దిగా అర్థమవుతున్నదనిపిస్తున్నది. ఈ వ్యవహారాన్ని గురించి ఈ మధ్య నెహ్రూతో నేను మాట్లాడిన సందర్భంలో తిరు అభ్యంతరం ఎక్కువగా సైనికవిషయాలకు సంబంధించింది కాదని, మనస్సుకు, రాజకీయాలకు సంబంధించిందని అయన నాతో అన్నారు. ప్రపంచంలో జరుగుతున్న మహాఘర్షణలో ఈ పక్షమా, ఆ పక్షమా అని పాకిస్తాన్ ఒక ప్రక్క చేరిపోతున్నదని, ఆన్నయ ఆసియా దేశాలు అట్లా చేయడం కనబడని నెహ్రూ భావిస్తున్నారు. మనప్రభుత్వానికి, ఇండియాకు వున్న అంతరంలో వున్న అవలు అర్థంఅంతా ఇందులో ఇమిడివుంది." అని రాయబారి ఎలెన్ సమాధానం ఇచ్చారు.

సెనెటర్ స్మిత్ ఇంకో ప్రశ్న వేశాడు. "నెహ్రూ తటస్థ విధానాన్ని నిజంగా అనుసరిస్తున్నాడా? లేక రష్యాఅంటే, చైనాఅంటే, భయంతో అనుసరిస్తున్నాడా"?

ఈ ప్రశ్నకు ఎలెన్ ఇట్లా సమాధానం ఇచ్చాడు. నెహ్రూ చైతన్యవిధానం కొంతభయంవుంది, కొంత మెప్పుదల వుంది. ఇండియా, చైనాలమధ్య పెద్ద మైళ్ళ దూరాన్ని సమీపిస్తూవున్నదన్న విషయాన్ని మనం విస్మరించడంతగదు. అదికాక పాకిస్తాన్ అంటే ఇండియాలో కొంత పల్లమాలిన భయంకూడా వుంది. ప్రధానమంత్రి నెహ్రూయే నన్ను ఇట్లా అడిగారు, "పాకిస్తానకు మీరు ఆటంబాంబులు ఇస్తారా? ఆటం తయారిస్తున్నారా? బాంబులు ఇస్తారా? అనేక పాకిస్తాన్ చేతిలో పెట్టబడినవి కాగా ఆకర్షించే విషయం పరిశీలించాలనీ, ఈయా మార్గాలద్వారా ఆర్థికాభివృద్ధి జరగగలదనీ చెప్పాడు.

ఈ ఆయుధాలు పుచ్చుకొని, వారిని, పరిని, కిందిదాకా అడం లేదని గూడా బుజ్జగించుకోవలసి వుంది. అది అట్లా బుజ్జగించి తిప్పాలి ఇండియా భయం కొంత తగ్గవచ్చు. ఇంతవరకు అట్టిగ్గుదల ఏమీ కన్పించడంలేదు. ఇది అతి కీలకమైన కాదు. యుద్ధానికి సంబంధించిన విషయం. కాని అమెరికా కాపులిర్గిస్తున్న సమిష్టి భద్రతను ముందుకు తీసుకు పోవల్సివుంటే, ఇండియాతో మన సంబంధాలు ఏమాత్రమూ పనిచేయని దేశం పెట్టుకోకుండా కృతనిశ్చయ చిత్తంతో ముందుకు పోవడమే యుక్తం అని నేను భావిస్తున్నాను అన్నారు.

## యోగవిద్యాచార్య శ్రీస్వామికైవల్యానంద

### బొంబాయిలో గౌప్ప సన్మానం

బొంబాయి, సెప్టెంబరు 12: పాశ్చాత్య వ్యాయామ విద్య ప్రపంచంలో కొన్ని లక్షణాలను యోగాభ్యాసం ద్వారా అలవర్చుకోవచ్చని డా॥ కె. వి. రామస్వామి అయ్యరు నేడిచట స్వామి కైవల్యానంద 71వ జన్మదిన పురస్కారానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

యోగ విద్యాభివృద్ధికై కృషిచేసిన స్వామిజీ అయన కృషిపట్ల ప్రశంసా పూర్వకంగా, గుజరాత్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, జన్మదినోత్సవ కార్యక్రమ నిర్వహణకై ఏర్పడిన ఆహ్వాన సంఘాధ్యక్షులు అయిన శ్రీ హెచ్. వి. దివాటియా స్వామిజీకి పరిశీలన పత్రం సమర్పించారు. స్వామిజీ ఆ మొత్తాన్ని కైవల్యాలందు యోగవిద్యా పరిశోధనసంస్థకు నిరాకరించారు.

ప్రముఖులు తమ సందేశాలు పంపారు. వీరిలో పెక్కుమంది రాష్ట్ర గవర్నర్లు, ముఖ్యమంత్రులు కలరు.

అధ్యక్షుడు సభలోనిచ్చిన శ్రీ రామస్వామిఅయ్యరు ప్రసంగిస్తూ యోగవిద్యను సరిగా అభ్యసిస్తే దేహం పటిష్ఠం కాగలదనీ, ఆత్మవిగ్రహం పెంపొందగలదనీ, పదేపదేలో క్రమశిక్షణ ఏర్పడగలదనీ అన్నారు.

శాస్త్రీయ ప్రాతిపదికపై యోగవిద్యను ప్రచారం చేసినందుకు స్వామిజీని అభినందించారు. శ్రీ దివాటియా కూడా ప్రసంగించారు.

## పశ్చిమ రైల్వే మార్గంలో రైలుప్రమాదం

### ఇద్దరికి గాయాలు: అందులో ఒకనికి ప్రమాదస్థితి

సూరత్, సెప్టెంబరు 12: రెండు బ్యాసెంజరు పెట్టెలు, ఏడు గూడ్సు పెట్టెలు పట్టాలతప్పిన కారణంగా ఇద్దరు ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ సంఘటన వా పై - బిల్లి మా కా మధ్యనుండి ఉదాయ్‌కిదగ్గర పశ్చిమ రైల్వేలో జరిగింది. ఇందులో గాయపడిన ఇద్దరిలోను ఒకనికి తీవ్ర ప్రమాద భరితంగా వుంది.

## అస్పత్రిలో మరణం

బొంబాయి, సెప్టెంబరు 18: పశ్చిమ రైలుమార్గం రైలు ప్రమాదంలో మృతి నాగ్రులయిన ఇద్దరిలోను ఒక వ్యక్తి నేడు సూరత్ ఆసుపత్రిలో మరణించాడు.

## మధ్యభారత్‌లో మాంగళూరి పెంకుల పరిశ్రమ

ఇందూర్, సెప్టెంబరు 18. మధ్యభారత్ లో మంగళూరు పెంకుల పరిశ్రమ స్థాపనకు గాను దక్షిణాది పారిశ్రామికులు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చెయ్యడాన్ని గురించి అలోచిస్తున్నది.

ఈ పెంకులను తయారు చేసేందుకు కావలసిన సామానులు ఈ రాష్ట్రంలో విరివిగా వున్నాయి. ఈ దక్షిణాది పారిశ్రామికులు అప్పుడే ఈ ప్రభుత్వానికి ఈ రాష్ట్రంలో ఈ పెంకుల ఫ్యాక్టరీలను కట్టడాన్నిగూర్చి నీళ్ళు మళ్ళ సమర్పించారు.

## శాంతిమండల నిర్మాణం

### అగ్నేయాసియా ఆకాంక్ష

### విజయలక్ష్మి ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఇన్నాళ్ళకి ఆసియా దేశాలు స్వతంత్రం పొందినవి, ప్రపంచ వ్యవహారాలను రూపొందించడంలో తమ ధూమధామను నిర్వహిస్తున్నవనే గర్వాన్ని ధూతి ఆగ్నేయాసియా దేశాలలో వర్ణన చేసిన అనంతరం నేడు తమిళంలో ప్రగాఢంగా తెలియజేసినది సమితి అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడ అభిభాషించారు.

భారత విదేశ వ్యవహారాల మంత్రుల తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ప్రపంచమూ ఇండియా తన ఇరుగు పొరుగు దేశాలతో సౌహార్దమతిత్వాన్ని పెంపొందించుకోవాలని శ్రీమతి విజయలక్ష్మి ఉద్బోధించారు.

శాంతిమండలం ఒకటి కాలక్రమాన్నలని ఇండోనీషియా, బర్మా, సీంహళం మలయాలు ఆకాంక్షిస్తున్నవి. ఇండియా దీనిపట్ల అత్యంత ఆసక్తిగల్గివున్నది. అదేలాగ కూడా, శాంతికై ఇండియా పాటిస్తున్న కృషికి తోడ్పడాలని ఆసక్తి ఏర్పడింది. ఈవిధమైన వాతావరణ తిత్వాన్ని పెంపొందించుకొన్న నాటికి, పశ్చిమ దేశాలతో ఆసియా సంబంధాలను ఇదమిత్థంగా తేల్చుకు రూపొందించడం సాధ్యం కాగలదని ఆమె అన్నారు.

కష్టపడి పనులు చేయాలనీ, బాటిని పాటించేటట్లు కూడాదనీ ఉద్బోధిస్తూ ఆమె ఇలా అన్నారు.

పాశ్చాత్యులంతా ఒక కార్యం తలపెట్టగానే దానితో తొందరపాటుతో ముందుకు పడతారు. అయితే, చివరకు ఈ ఉత్సాహం ఉండదు. పట్టుదల సడలిపోతుంది. ఈ విషయంలో చైనా ఒక్కటే మినహాయింపు. చైనాప్రజలు ఆరంభశూరులు కాదు. లక్ష్యాలు నిర్ణయించుకుని నిర్విరామంగా కృషిచేస్తారు. ఇండోనీషియాలో ఉన్న రెండుకోట్ల మంది చైనీయులూ ఇంతే. అందుకే వారిని భాగ్యవంతులని పరిగణించింది. పాశ్చాత్యాభ్యుదయాభివృద్ధి కొక్కటానికి కారణం వారు ఈ విశిష్టలక్షణ లక్షితులై ఉండడమే. ఈ పట్టుదలని మనం నేర్చుకోవాలి. నిర్విరామంగా కృషిచేయాలి.

శ్రీమతి విజయలక్ష్మి ఇండోనీషియా గురించి కాలనీపు ప్రసంగించారు. తాను చూచిన దేశాలన్నిటిలోనూ, ఇండియాకు అత్యంతమైన సన్నిహితమైన దేశం ఇండోనీషియా ఒక్కటే అని ఆమె చెప్పారు. అక్కడి ప్రజలలో అధిక సంఖ్యాకులు ముస్లింలు అయినా అక్కడ మతి విభేదాలు లేవు. రామాయణ మహాభారత గాథల తోలుబొమ్మలాటని అక్కడి అధిక ప్రజానీకమూ భక్తి ప్రపత్తులతో ప్రదర్శిస్తారు తెలిపారు.

అక్కడ ఒక ముస్లిం యువకుని కలిసి "నీవు ముస్లిమా? లేక బౌద్ధుడా?" అని అడుగగా, అల్లాతో తన సంబంధం వ్యక్తిగతమయినదని జవాబిచ్చాడని విజయలక్ష్మి చెప్పారు.

ఇరుగుపొరుగులతో స్నేహసంబంధాలను ఏర్పరచుకోవడంలోగల ప్రాముఖ్యాన్ని ఇండోనీషియా గ్రహించిందనీ, కాంబిడి సుస్థిరం చేసే లక్ష్యంతో, ఇండోనీషియా తనకు ఉచితమని తోచిన పద్ధతిలో కృషి చేస్తున్నదనీ ఆమె చెప్పారు. ఇండోనీషియాగురించి ఆమె ఇంకా ఇలా అన్నారు.

"ఇండియా, ఇండోనీషియాలకు విభిన్న పద్ధతులలో స్వాతంత్ర్యం సిద్ధించింది. అయితే వారి స్వాతంత్ర్యానికి ఇంకా పరిపూర్ణత సిద్ధించలేదు. ఇరియాన్ (పశ్చిమన్యూగినీ) ఇంకా డచ్చివారి చేతులలోనే ఉంది. ఇరియాన్ ప్రజ కివస్తే ఇండోనీషియనులు ఉద్రిక్తులౌతారు.

ఇరియాన్ సమస్యకు అహింసా విధానం అత్యుత్తమ విధానం అని ఒకటి రెండుసార్లు నేను పన్నుతూ అన్నాను. వారి ముఖాలు గంభీరమయ్యాయి" నేను అహింసా వాదులం కాము. అహింసావిధానం అవలంబించడం మా బల్లకాదు. అయితే, ఇంకో మా ఇరియాన్ గురించి మేము ఏంచేస్తున్నట్లు? అనేవారు."





ది ఈస్ట్రిక షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
సుప్రసిద్ధ ఏజెంట్లు:
ది సిందియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు - నాగపట్నం/స్ట్రెయిట్సు సర్వీసు
యస్. యస్. జలగోపాల్



మద్రాసునుండి 9-10-54
నాగపట్నం నుండి 10-10-54
ప్రయాణమగును. కంపెనీ ఏజెంట్లనుండి వివరాలు తెలిసి పాసేజ్ టిక్కెట్లు పొందవలెను.
ఈ నౌకలో ఉత్తరేవి ప్రయాణీకులు కొలంబు కొద్దిమంది మాత్రం కల్గిన బెర్తులున్నవి. రేట్ల వివరములు, పగైరా ఏజెంట్లవద్ద పొందవలెను.
పెట్టెలు, స్టీరేజీ హోం రేపు, సింగపూర్లకు సరకులు అంగీకరింపబడును.
ఇతర వివరాలకు:
ఏజెంట్లు: టి. పి. వి. మహమ్మద్ రాథర్ & కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1. ఫోన్: 4872-8. తంతి: "Eastshipco."
పండగపాలెం, నాగపట్నం. ఫోన్: నెం. 72. తంతి: "Eastshipco."

దక్షిణ రైల్వే

మైసూరు నందు దసరా

(27-9-54 నుండి 7-10-54)

దసరా ఉత్సవము .... 7-10-54
దసరా ప్రదర్శనము .... 27-9-54 నుండి

సరళమైన తిరుగు ప్రయాణపు టిక్కెట్లు
H ఇంటర్, III తరగతులకు,
ఇవ్వబడును.

మైసూరుకు పోయివచ్చుటకు ఈ రైల్వే మీద మైసూరు నుండి 100 మైళ్ళ అంతకు మైబడిన దూరము గల స్టేషను లన్నింటి నుండియూ టిక్కెట్లు జారీచేయబడును.

టిక్కెట్లు జారీ ... ... 20-9-1954 నుండి
చేయబడు తేదీలు ... ... 6-10-1954 వరకు

టిక్కెట్ల కాలపరిమితి: తిరుగు ప్రయాణం 10-10-1954 అర్ధరాత్రిలోగా పూర్తిచేయవలెను.

టిక్కెట్ల రేట్ల వివరము: 1½ సింగిల్ ప్రయాణపు రేట్లు. (ప్రయాణీకులు ప్రయాణము చేసే ఎక్స్‌ప్రెస్, మెయిల్ లేక ఎక్స్‌ప్రెస్ లేక రెండు కలిసి గాని, మెయిల్ లేక ఎక్స్‌ప్రెసున్ను పాసాగరు రైలు కలిసి గాని, లేక పాసాగరు ర

# క్రీడారంగం

## పార్లమెంటు సభ్యుల క్రికెట్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక క్రికెట్ జట్టు నైనీ, కలకత్తా, బొంబాయి నగరాలలో ఆయా ప్రాంతీయ జట్టులతో క్రికెట్ ఆడుతుంది. ఈ ఆటలకల్ల వనూలయ్యే సొమ్ము ప్రధాన మంత్రి వరదబాధితుల సహాయనిధికి విరాళంగా ఇవ్వబడుతుంది.

పార్లమెంటు సభ్యులజట్టుకి రక్షణ శాఖ ఉపమంత్రి సర్దార్ సింగ్ మజీఠియా నాయకత్వం వహిస్తుంది.

మొదటిఆట సెప్టెంబరు 18,19 తేదీలలో నైనీ (అల్హాబాద్)లో పాటియాలా టీంతో జరుగుతుంది.

## అంతర్జాతీయ బాడ్మింటన్ జట్టు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : మలయా నేషనల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాడ్మింటన్ జట్టు ఒకటి ఆస్ట్రేలియా, అమెరికా దేశాలలో పర్యటన చేస్తుంది. ఈజట్టులో ఇద్దరు భారతీయులు: ఇద్దరు బ్రిటన్‌లూ, ముగ్గురు అమెరికన్‌లూ, ఇద్దరు మలయన్‌లూ, ఇద్దరు ఇండోనేషియన్‌లూ ఉంటారు.

ఇండియా, బర్మా, హాంకాంగ్, మలయా, ఇండోనేషియా దేశాలలో వీరు టూర్నమెంట్ ఆడుతారు. ఈజట్టు కార్యక్రమ వివరాలు ఇంకా నిర్ణయం కాలేదు, అయితే, నవంబరు మూడో వారంలోగానే వీరి పర్యటన పూర్తి అయ్యేవిధంగా తేదీలు నిర్ణయించ బడ్డట్టు తెలుస్తుంది.

## బందరు హిందూ కాలేజి హైస్కూలు

### వార్షిక ఆటల పోటీలు

బందరు, సెప్టెంబరు 12 : స్థానిక హిందూ కాలేజి హైస్కూలు, దానికి అనుబంధమైన వార్షిక ఆటల పోటీలు విజ్ఞాన మందిరాలు ఆవరణలో జరిగినవి. ఈ సందర్భంలో జరిగినవివరాలు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె.వి. జాన్సన్ గారు అధ్యక్షత వహించి, ఆటలు గెలుచుకొన్నవారికి బహుమతులు పంచి పెట్టారు.

ఈ ఆటల పోటీలలో ఈ క్రింది వారు గెలుచుకొన్నారు:

### హైస్కూలు సీనియర్సు

110 మీటర్ల హర్డిల్స్ (1) డి. జానకీరామ అప్పారావు (2) వి. హెచ్. పూర్ణచంద్రరావు హైజంప్ 1. యస్. రాధాకృష్ణరావు 2. వి. హెచ్. పూర్ణచంద్రరావు 100 మీటర్ల డ్యాష్ 1. యం. శివరామప్రసాద్ 2. డి. జానకీరామ అప్పారావు, పోల్ వాల్ట్ 1. వి. వరవీంహారావు 2. వి. హెచ్. పూర్ణచంద్రరావు బ్రాడ్ జంప్ 1. డి. జానకీరామ అప్పారావు, 2. వి. శ్రీనివాసులు షాట్ పుట్ 1. ఎం. చలపతిరావు 2. వి. హెచ్. పూర్ణచంద్రరావు 400 మీటర్ల పందెము, 1. వి. వెంకటరావు, 2. యం. శివరామప్రసాద్, 800 మీటర్ల పందెము, 1. వి. వెంకటరావు, 2. యస్. చలపతిరావు, 200 మీటర్ల పందెము 1. యం. శివరామప్రసాద్ 2. యస్. కుటుంబరావు హాఫ్ జంప్ 1. డి. జానకీరామ అప్పారావు, 2. వి. శ్రీనివాసులు జావెలిన్ త్రో 1. వి. వరవీంహారావు 2. ఎం. చలపతిరావు. డిస్కస్ త్రో 1. వి. హెచ్. పూర్ణచంద్రరావు 2. వి. వరవీంహారావు 4 × 200 మీటర్ల రిలే, 1. వి. వరవీంహారావుజట్టు 2. వి. హెచ్. పూర్ణచంద్రరావుజట్టు, ఛాంపియన్‌షిప్ పంపాదించిన డి. జానకీరామ అప్పారావుకు షీల్డు బహూకరించారు. జమీందారుగారి వివాహబహుమతి రజతపాత్ర, టేబుల్ వేయూరు వెంకటసుబ్బారావుగారి మెడల్సు విజ్ఞప్తి చేసెను.

### హైస్కూలు జూనియర్సు

100 మీటర్ల డ్యాష్, 1. వి. వెంకటేశ్వరరావు 2. వి. మోహనరావు, బ్రాడ్ జంప్ 1. వి. వెంకటేశ్వరరావు 2. చిన్నయ హైజంప్, 1. టి. శ్రీరామమూర్తి, 2. యస్. వెంకటేశ్వరరావు, షాట్ పుట్, 1. వి. వెంకటేశ్వరరావు, 2. వి. శ్రీనివాసరావు, 100 మీటర్ల హర్డిల్స్ 1. వి. మోహనరావు, 2. వి. వెంకటేశ్వరరావు. 400 మీటర్ల పందెము, 1. పటేల్ హాఫ్, 2 వెంకటాహాఫ్, 4 × 200 మీటర్ల రిలే 1. పటేల్ హాఫ్, 2. వెంకటాహాఫ్ 3. వెంకటేశ్వరరావుకు ఛాంపియన్‌షిప్ బహుమతి యివ్వబడెను.

గవోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

తీవ్రసంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)
సర్వమేహదర్మరోగనిపుణులు
కుష్ఠు, బొల్లి కిస్కారంబదికిచ్చు
రుసుము అక్కరలేదు
రెడ్డి అండ్ కో. గజపతినగరం
మెయిన్ రోడ్, గజపతినగరం (విశాఖపట్నం జిల్లా)



కేంద్ర ప్రభుత్వంమంత్రి రాజీనామాఇచ్చి వైదొలగిన శ్రీ వి.వి. గిరిగారిస్థానానికి కార్మికశాఖామంత్రిగా నియమింపబడిన శ్రీ ఖాండూభాయ్ దేశాయి గారిచే, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారు ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం.

## పూడివాడ గ్రామంలో పిడుగు పాటు

### 7 పశువుల చావు

పెరకపల్లి, సెప్టెంబరు 11 : నిన్న 6 వ తేదీరాత్రి పూడివాడగ్రామంలో కర్ల పాలెం రత్న మాణిక్యాలరావుగారి వెంకటి బావిపై పిడుగుపడి మోటారు బోయినది. ఆ బావిడిలోని ఒకగోడ, రెండు పాడిఆవులు ఒక దూడ మూడు దున్న బోతులు మొత్తం ఏడుపశువులు చనిపోయినవి. (స్వ. వి.)

బ్రాంచి స్కూళ్లకు బాలియన్లు 100 మీటర్లు, 1. జి. పద్మయ్య, 2 కె. వర సింహారావు లాంగ్ జంప్, 1. జి. పద్మయ్య, 2. కె. యం. కె యస్. ప్రకాశ్ హైజంప్, 1. కె. యం. కె. యస్ ప్రకాశ్, 2. వి. భాస్కరరావు, 400 మీటర్లు, 1 జి పద్మయ్య, 2 జి. శంకరరావు షాట్ పుట్, 1. వి మధుసూదనరావు, 2. కె యం. కె. యస్. ప్రకాశ్, 4 × 200 మీటర్లరిలే, 1. జి పద్మయ్యజట్టు 2. వి. భాస్కరరావు జట్టు ఛాంపియన్‌షిప్ బహుమతి వి పద్మయ్యకు విజ్ఞప్తి చేసెను.

హైస్కూలు, బ్రాంచిలపైన 100 మీటర్ల పందెము, 1 వి. సూర్యనారాయణశాస్త్రి (టీచరు) 2 టి. వి యస్. శర్మ (ఫిజికల్ డైరక్టరు), బంగ్రోతులు, 100 మీటర్ల పందెం, 1. జి. జానకీరామ (బ్రాంచిబంగ్రోతు) 2. యం. గోపాలస్వామి హైస్కూలు బంగ్రోతు టగ్ ఆఫ్ వార్ పోటీలు, జట్టికి 1. పైన 2. జట్టి.

హైస్కూల్ సరళ్సు: 75 గజాల పందెము, 1. జె. రమాదేవి, 2. ఆర్. సీతామహాలక్ష్మమ్మ. 50 గజాల స్కిప్పింగు 1. జె. రమాదేవి, 2. ఎం. విర్మల లోయింగ్ బెలూన్ 1. యం. విర్మల, 2. ఎ. లీలావతి మ్యూజికల్ చైర్సు 1. ఆర్. సీతామహాలక్ష్మమ్మ, 2. ఎం. విర్మల.

జూనియర్ : 50 గజాల పందెం. 1. కె. హెచ్. కనకప్రసూనాంబ, 2. యం. పద్మావతి పికింగ్ ఆన్ ద బైస్సు 1. ఎం.ఎ.ఎల్. వర్తిని, 2. కె. హెచ్. కనకప్రసూనాంబ.

బ్రాంచి స్కూళ్ళ ఇంటర్ మీడియేటరు, జూనియర్సు 75 గజాల బోటి 1 జె. పద్మశీల, 2. ఎస్. వి. కుమారి. 50 గజాల స్కిప్పింగు. 1. కె. సుగుణ, 2. జి. సీతాదేవి. త్రోయింగ్ బెలూన్. 1. యస్. రామసుబ్బమ్మ, 2. యస్. వి. డి. కుమారి. మ్యూజికల్ చైర్, 1. ఎస్.వి.పి. కుమారి, 2 పి. వరలక్ష్మి దేవి. జూనియర్సు. 50 గజాల పందెం: 1 కె. సుగుణ, 2. యస్. అనసూయకుమారి, రైమ్సు 5 రన్. 1. టి. సీతా, 2. కె. వి. యర్. యల్. కుసుమాంబ, పికింగ్ ఆన్ రైమ్. 1. ఎ. జ్ఞానేశ్వరి, 2. ఆర్. అనిలక్ష్మి.

ప్రధానోపాధ్యాయులు. శ్రీ వి. రామయ్యగారి కృతజ్ఞతా వందనములతో సభ ముగిసెను. (స్వ. వి)

## సింహళ ఛాంపియన్‌షిప్ ఆటలు

కొలంబో, సెప్టెంబరు 18 : ఖండ ఒలింపిక్ ఛాంపియన్ పోటీలకు నిన్న ఇక్కడ జరిగిన షాట్ పుట్ పోటీలో తృతీయుడుగా వచ్చాడు. కాలిఫోర్నియా (అమెరికా) 4861 కి అంకి లు దూరం విసిరి ప్రథముడు గారాబడంతో పాటు, సీలంకకు రికార్డు దూరాన్ని అధిగమించాడు. కాలే, పోటీ కాధ 88 అడుగుల దూరమే విసరగలిగాడు. మొన్న డిస్కస్ త్రోలో కూడా పోటీకాధ విరిదన్నే అధిగమించాడు.

రేపద్దు కెపు ఢిల్లీ వస్తున్నాడు. ఈయన ఇండియాలో ఒకటిరెండు పర్యటన చేస్తాడు. కాలే కాలే మొదటి పైన కాటిలో ఢిల్లీలోని కొన్ని కేంద్రాలవారికి రెండు రోజులపాటు ఇతడు తరిఫీదు ఇస్తాడు.

## నంద్యాలలో పోలీసు సిబ్బంది రిక్రియేషన్ క్లబ్

నంద్యాల, సెప్టెంబరు 8: పోలీసు సిబ్బంది రిక్రియేషన్ క్లబ్బును నిన్నటి సాయంత్రము కర్నూలు జిల్లా (రూరల్) పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. యస్. కల్యాణరావు గారు ప్రారంభించారు. క్లబ్బుసభ్యులు పరస్పర సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకొని, ఉన్నతస్థాయిలో తమ విధులను నిర్వహించుటకు ప్రయత్నించి బలపడాలని కోరారు.

అల్పాహారంతో అనంతరం క్లబ్బు సభ్యులు 'కాలికాలి' ఆటాడు,

## పూడివాడ గ్రామంలో పిడుగు పాటు

### 7 పశువుల చావు

పెరకపల్లి, సెప్టెంబరు 11 : నిన్న 6 వ తేదీరాత్రి పూడివాడగ్రామంలో కర్ల పాలెం రత్న మాణిక్యాలరావుగారి వెంకటి బావిపై పిడుగుపడి కూలిపోయినది. ఆ బావిడిలోని ఒకగోడ, రెండు పాడిఆవులు ఒక దూడ మూడు దున్న బోతులు మొత్తం ఏడుపశువులు చనిపోయినవి. (స్వ. వి.)

## ప్రభుత్వం తరఫున సేకరించిన ధాన్యంవల్ల మిల్లర్లకు నష్టం

### ఎగుమతి సౌకర్యాలకై విజ్ఞప్తి

తెనాలి, సెప్టెంబరు 10 "తూర్పు పశ్చిమ ప్రభుత్వంవారు తమ తరఫున ధాన్యసేకరణ చేయబడింది గా మిల్లు యజమానులను కోరారు. పదుపు ధాన్యాన్ని మరపట్టించి బియ్యం ఎగుమతి చేయగలమని ప్రభుత్వంవారు నమ్మారు. కాని మేము సేకరించి నిల్వ చేసిన ధాన్యం ఎగుమతికి ఏర్పాటు చేయబడలేదని కోరగా అధికారులు అధ్యాయం తీసుకోకుండా రంగుమారిందని మాకు చెప్పుతున్నారు. నిల్వఉన్న కొద్దిపాటి ధాన్యం రంగుమారటం సహజమనియనుకుంటాను" అని గుంటూరుజిల్లా మిల్లు యజమానుల సంఘం కార్యదర్శి శ్రీ రామనేని వీరయ్య చౌదరి గారు ఒక ప్రకటనలో చెప్పారు. అందులో ఇంకా ఇలాఉన్నది.

పైగా అధ్యాయం మూడ్వంత పెట్టుబడితో రైతుల నుంచి కొన్నాము కనుక బస్తాఒకటికి రు 1.4.0 బడీ, రు 0-6-0 తిరుగు, గోడౌన్ అద్దె 0 6-0 వరకి బస్తాకి 2 రూపాయలు ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలి.

ప్రైవేటు మార్కెట్టులో కొన్న ధాన్యములో 1000 కి 40 బస్తాలు ప్రభుత్వమునకు ఇవ్వవలసి వచ్చింది గా నిర్బంధించి నిలవలో చెర్పించినారు ప్రైవేటుమార్కెట్టులో మేము కంట్రోలు ధరకంటే హెచ్చు ధరపెట్టి కొన్నాము కనుక దానికి మాకు నష్టం వస్తుంది. అందుచేత ఆ నాలుగు ధాన్యమును నిలవనుండి తొలగించి, మిగిలిన దానిపైన చెప్పినవిధంగా తరుగు, బడీ, అద్దెలుఇచ్చి బారంగోనాలలోగా ఎగుమతి చేయించటానికి ఉత్తరువులు చేయించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాము.

## "హైద్రాబాదును విభజించాలి"

### పజల్ అలీ కమిషన్‌కు స్వామి సీతారాం విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 12: ఫజల్ అలీ కమిషన్ వారికి స్వామి సీతారాం సమర్పించిన విజ్ఞప్తిలో ప్రస్తుత హైద్రాబాదు రాష్ట్రాన్ని భాషాప్రాంతాలుగా విభజించాలని కోర్కొన్నారు.

కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు తగు భిన్నత్వం ఎలా అయితే తెలంగాణా ప్రాంతాన్ని మాత్రం ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలని ఆయన కోరారు. విశాలాంధ్రకు హైద్రాబాద్ సికింద్రాబాదులు ముఖ్యపట్టణం కావాలని కూడా అందులో కోరారు. బళ్ళారి, బల్లారి కాలూకాలోని 8 తాలూకాలు, మైసూరు రాష్ట్రంలోని కోలారు, తుంకూరు ప్రాంతాలు, హన్నేరి, ఉత్కళ మధ్యప్రదేశాలలోని తెలుగు ప్రాంతాలుకూడా విశాలాంధ్రలో చేర్చాలని స్వామిజీ విజ్ఞప్తి చేశారు. రాజ ప్రముఖుల నియామక విధానం రద్దుచేయాలని కూడా ఆయన సూచించారు.

పేదవాలు కోరకుండా, పేదవాడు కృషితో ముందుకు వచ్చేవారికి చిన్న రాష్ట్రాలకు పరిపాలకులుగా ఉండవలసినవనికూడా సీతారాంసూచించారు. (శ్రీ స్వామి సీతారాం గారి విజ్ఞప్తిలోని అంశాలు ఇతర పత్రికలు ప్రచురించారు.)

## పాతపట్నం తాలూకా రాచకీయ మహాసభ

మద్రాసు, సెప్టెంబరు 12: పాతపట్నం తాలూకా రాజకీయ మహాసభ అక్టోబరు మొదటి వారంలో జరుపాలని నిశ్చయించబడింది. ఆంధ్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డిగారు ప్రారంభించేస్తారు. తాలూకా కాంగ్రెసు కార్యవర్గంవారు ఈ నెల 24-వ తేదీన పరూపేటయిలో తిరు ఏర్పాటు చేస్తారు తాలూకాలోని ప్రతి ఒక్కరు ఇందుకు సహకరించి విధిగా జయప్రదం చేయాలని కార్యదర్శులు శ్రీ యల్. లక్ష్మణదాసుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శివరాంపల్లిలో హిందీ ప్రచారక శిక్షణ

### హైద్రాబాద్ సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 10 : హైదరాబాదు హిందీప్రచార సంఘ కార్యదర్శి అంబాదేయశర్మగారు ఇట్లు ప్రకటించారు.

"రాబోవు అక్టోబరు 21 తేదీనుంచి 29 తేదీ వరకూ హైదరాబాదులోని శివరాంపల్లి గ్రామసీమా కేంద్రంలో హైదరాబాదు హిందీ ప్రచారశిక్షణ శిబిరం జరుగుతుంది. హిందీ ఉపాధ్యాయులకు మాతృ భోధన పద్ధతులతో పరిచయం కలిగించుటకున్న, వారిజ్ఞాన శక్తివృద్ధికొన్ని ఇది ఉద్దేశింపబడింది. వారంరోజులు వివిధ విషయాల పై ప్రముఖ విద్వాంసులు ఉపన్యసిస్తారు. విశేషగా భారతి హిందీప్రచారసభ విశారద, ప్రవీణ, ప్రచారక్ పరీక్షలలో గాని, పాటలో సమానమైన ఇతర పరీక్షలలో గాని ఉత్తీర్ణులైనవారికి మాత్రమే ఈ శిబిరంలో ప్రవేశముంటుంది మొత్తం 25 మంది ఉపాధ్యాయులు ఇందులో చేర్చుకోబడుతారు వారికి ఉచిత భోజనవాసస్థానం ఏర్పాటుచేయబడుతుంది. కాకపోతే ఖర్చుతూచి పంపుం భరిస్తుంది. నేనగోరేదారు వెంటనే పంపావికి (రాజేంద్రనగర్) వ్రాసుకోవాలి."

## పశ్చిమగోదావరి జిల్లా వెనుకబడిన జాతుల

### కార్యవర్గ సమావేశం

ఏలూరు, సెప్టెంబరు 8 : పశ్చిమ గోదావరి జిల్లా వెనుకబడిన జాతుల సంఘం కార్యవర్గ సమావేశం మొన్న ఇక్కడి అంబేద్కర్ గ్రంథాలయంలో శ్రీ పి. శివబ్రహ్మంగారి అధ్యక్షతన జరిగింది. మహాసభలో ఆమోదించిన చిత్తు తీర్మానాలు నిబంధనావళి పై తర్కములజరిపి పూర్తి నిర్ణయాలు చేశారు. జిల్లాలోని అన్ని తాలూకాలలోను మహాసభలుజరిపి తాలూకా కమిటీలను నిర్మించాలని తీర్మానించారు

ఏలూరు పట్టణ వెనుకబడిన జాతుల మహాసభ త్వరలో జరపాలనీ, వేదలయిన వెనుకబడిన జాతులవారి బంజరు పంపిణీ దరఖాస్తులను జిల్లా సంఘాల ద్వారా ప్రభుత్వానికి అందచేయాలని తీర్మానించారు వెనుకబడిన జాతుల అభ్యున్నతికి గాను తగువిధంగా కృషి చేయాలని జిల్లా సంఘం అర్జివైజరు శ్రీ ఉరిటి రామయ్యగారిని కోరారు. 19 తేదీన తిరుపతులో తాలూకా మహాసభ జరపాలనీ, జిల్లా సంఘకార్యవర్గ సమావేశం జరపాలనీ నిర్ణయించారు. శ్రీయుతులు కొల్లి రామన్న, కె. సుందరరావు, పి. వెంకటేశ్వరరావు, ఎ. సుబ్బారావు ఆర్. జానకీరమణం, యస్. లక్ష్మీనారాయణ, యల్. సూర్యప్రకాశరావుగారులను జిల్లాకార్యవర్గంలో చేర్చుకున్నారు.

## కర్నూలుజిల్లా పి. డి. పి. కార్యకర్తల సమావేశం

పత్యాల, సెప్టెంబరు 8: కర్నూలుజిల్లా పీపుల్సు డెమొక్రాటిక్ పార్టీ సమావేశం శ్రీ వి. కాశీనాథ్ శాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శులు శ్రీ జి. వి. కొండయ్యగారు సమావేశానికి హాజరైన రాజకీయ పరిస్థితులను వివరించారు. కరివేపపత్యక్షగ్రహాన్ని బలపరుస్తూ, పత్యక్ష ప్రజాఉద్యమ కార్యకర్తల కోసం సమావేశపు నిర్ణయాలను ఆమోదిస్తూ తీర్మానాలు చేశారు.

## కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, సెప్టెంబరు 12: నిన్న ఉదయం యిక్కడి కృష్ణానది నీటి మట్టం అడుగులకు 6 8 అడుగులు గా ఉన్నది. 22 తిలు పు లు ప్రారంభమవి ఉన్నవి.

## మదరాసు ధరలు

మద్రాసు, సెప్టెంబరు 14

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పరిశుద్ధ 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 58. 8 0
పెట్టాబంగారం తులం రు. 88 0-0
యూస బంగారు రు. 86-0 0
వీసవెండి తులం100కి రెడి రు. 156-8 0
చిల్లర ధర రు. 1-10-6

పేరుకిలకు

(581 పౌ॥ 1-కి ఎక్సుతోపా గిడ్డంగులు మొదలు-సేల్సుటాక్సుతో సహా) రు. 115-117-0-0
పేరుకిపగడూరి ఎక్సు పెల్లరీ బిలో 8% (500పౌ.) రెడి చిల్లరధర రు.235-0-0
పొంగాయడూరి (87½ పౌనులు)
అంబురూర్కు రు. 83-0-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా 80-0-4
రాజా రు. 29-8-9

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ) రు. 190-0-0

పందదారా

జపాన్ (66 పౌ) 34-8-9
క్యూబాన్ (100 పౌ॥) 86-5-9

## బొంబాయిమార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 14 ఇవాళ బొంబాయి వెండి బంగారు మార్కెట్ వెండి (100 కు.) 155-2-0
బంగారం (1 కు.) 86-18-0
పాపిరిస్ 57-12-0
కలకత్తా మార్కెట్ ధరలు: 154-12-0 88-0-0; కి 2-0.

## తాడేపల్లి గూడెంలో ధాన్యం బియ్యం ధరలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 12 : ఈవారపు యిక్కడి ధాన్యం, బియ్యం ధరలు యీ విధంగా ఉన్నవి.

స్థానికంగా ధరలు :

ధాన్యం : (166 పౌన్లు బస్తా)

| | |
|---|---|
| అక్కుబట్టు | 20-8-0 |
| కరికెపన్నాలు | 18-0-0 |
| బుడమ | 15-8-0 |
| వల్లారు (దాళ్వా) | 17-4-0 |
| కృష్ణకోటాకులు | 22-0-0 |
| పప్పుకృష్ణకోటాకులు | 23-8-0 |
| బంగారుతీగలు | 80-0-0 |
| కిచిలీపాంబాలు | 23-8-0 |

బియ్యం (164 పౌన్లు బస్తా)

| | |
|---|---|
| అక్కుబట్టు | రు. 80-0-0 |
| వేరుశెనగ 96 పౌ॥ | 16-8-0 |
| ,,పప్పు 177 పౌ॥ | 47-8-0, 48-0-0 |
| ,, సాంబ 24 పౌ॥ | 12 0-0 |
| ,,పిండి 160 పౌ॥ | 16.4-0, 16-8-0 |

యెరుపుమతి ధరలు :

ధాన్యం : (యెరుపుమతి) కంచిలో బస్తాకు 164 పౌన్లు

| | |
|---|---|
| కరికెపన్నాలు | 20-0-0 |
| వల్లారు (దాళ్వా) | 19-0-0 |

బియ్యం : (యెరుపుమతి) కంచిలో బస్తాకు 164 పౌన్లు

| | |
|---|---|
| అక్కుబట్టు | 83-12-0 |
| కరికెపన్నాలు | 81-4-0 |
| వల్లారు (దాళ్వా) ఎర్రని | 36-0-0 |
| కృష్ణకోటాకులు | 86-0-0 |
| పప్పుకృష్ణకోటాకులు | 86-8-0, 87-0 0 |
| బంగారుతీగలు | 51-0-0 |
| కిచిలీపాంబాలు | 87-8-0 |

ఉప్పుడు బియ్యం: యెరుపుమతి కంచిలో బస్తాకు 164 పౌన్లు బస్తా

| | |
|---|---|
| (సిద్ధంగాయున్నవి) | రు. 81-8-0 |
| (జట్టి పద్ధతి), | 80-0-0 |
| వల్లారు (దాళ్వా) | |
| (సిద్ధంగాయున్నవి) | 29-0-0 |
| (జట్టి పద్ధతి) | 28-8-0 |
| పులావ నవ్వులు 164 పౌ॥ | 50-0-0 |

## త్రాగిన నేరానికి గ్రామ మున్సబు అరెస్టు

పెంకుపల్లి, సెప్టెంబరు 18 : ఈ సమీపగ్రామం తాలూకు మున్సబు తప్పుత్రాగి అసభ్యంగా ప్రవర్తించాడన్న నేరంపై పోలీసు ఇన్స్పెక్టరు పెంకయ్యగారు అరెస్టుచేసి కేసు పెట్టారు.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్
ప్రకటన
సైదాపేటలోని ఒక అపీసును
తిరుపత్తూరు (రామనాథపురం జిల్లా)
(దక్షిణ రేలువీధి)
యందు 1954 సెప్టెంబరు 16 తేది గురువారం నాటినుండి
ప్రారంభింపబడును.

జాతీయ ప్రణాళిక
ఋణం
ముగింపు తేది
సెప్టెంబరు 16
విరివిగా
విరాళాలివ్వండి

## రేడియో

గురువారం, సెప్టెంబరు 16

విజయవాడ

ఉ॥ 6-55 ప్రార్థన 7 తెలుగు వా॥ 7-15 మద్రాస్ (వి) వరకు 7-80 మద్రాస్ వరకు 8 ఆంగ్ల వా.

మ॥ 12.30 మధ్యమిక పాఠశాలలకు-పాఠ్యులు (ప్రసంగం) ఎ.పట్టాభిరాం 1 (వి) వరకు 1-30 (ఎ) వరకు 1-40 హిందీ వా॥ 1-50 తెలుగు వా॥ 2 మద్రాసు: (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలలకు గెలిలియో (ప్రసంగం.)

సా॥ 4 ప్రాథమిక పాఠశాలలకు శివాజీమహారాష్ట్రులు (ప్రసంగం.) 5-30 కె. వి. నారాయణం పు వీణ 6 సంగీత శిక్షణ 6-15 ప్రాంతీయ వా॥ 6-25 వైద్యక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15 గీతావళి వి. రవీంద్రబాబు 7-30 కొలదండ్రము (పర్వ) జొన్నలగడ్డ పర్వి నారాయణమూర్తి మల్లంగి శ్రీరామమూర్తి 7-50 పాపిత్రి, రాజా (వి) 8 ఎ. పి. నారాయణరావు (వీణ) 8-30 సంగీత సంచిక.

బృహస్పతివారం. రాగలక్ష్మి: సుముఖం ((ప్రసంగము) యమునాతీరము (శిశుచిత్రము) 9 ఆంగ్ల వా॥ 9-15 గీతావళి రవీంద్రబాబు 9-30 గానసుధ (వి) 10 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 ప్రార్థన 7 వార్తల మేళనం 7-15 తమిళ వా॥ 7-30 ఎ. ఎస్. మణి 8 ఆంగ్ల వా.

మ॥ 12-30 వా॥ పాఠశాల (వి) 1 మహిళామండలి 1.30 శిశుమందిరి (వి) 1-40 హిందీ వా॥ 1-50 (వి) 2 తమిళ వా॥ 2-10 (ఎ) వరకు 2-15 ఉ॥ పాఠశాలలకు.

సా॥ 4 ప్రా॥ పాఠశాల (వి) 4-30 పాశ్చాత్య సంగీతం (వి) 5-30 ఎం. కె. వ్యాసిబాబ్రెల్లె బాదవ్వరం 6 ఆంగ్ల వా॥ 6.15 ప్రాంతీయ వా॥ 6-25 పెద్ద లి శ్రీ వి. జి. వి 5 7-0 తిరుక్కురళ్ శ్రీ ఎస్. రాజం 7-15 తమిళము వా. 7-30 కొరిపెట్ (విలయవిద్వాంసులు) 7.45 (వి) వరకు 8-15 రాగం, తానం, పల్లవి (తిరుచిరిత) 9-0 ఆంగ్లము వా. 9-15 పిల్లలకు పాఠశాలలో చెర్పుడానికి ముందు విద్యాలోచి ఆంగ్లము వా. మిస్ వి. ఎస్. కిర్క 9-30 పిల్లల బృందం షెహనాయ్(సూ. వి)-ం కి భాగ్రత్ 10.0 పాశ్చాత్య సంగీతం (వి) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (వి)

ఉ॥ 7.0 తెలుగు వా. 7-15 ఛలిత గానము 7-30 (ఎ) వరకు.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12.30 మధ్యమిక పాఠశాలలకు 1-0 (వి) 1-30 ఆంగ్లము వా. 1-40 (వి) 1-50 తెలుగు వా. 2-0 చిత్రలహరి 2-15 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 4-0 ప్రాథమిక పాఠశాలలకు 4-30 (ఎ) వరకు 5-30 (ఎ) వరకు 6-15 ప్రాంతీయ వా. 6-25 ఛలితగీతం వింజమూరి లక్ష్మి 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగు వా. 7-15 గీతావళి రవీంద్రబాబు 7-30 విజయవాడ వరకు 7-45 సంధ్యాగానము (వి) 8-0 కర్ణాటక జానపద గీతాలు 8-15 (ఎ) వరకు 9-30 మైసూర్ టి. చౌడయ్య (వయొలిన్) 9-45 ప్ర సం గం (వి) 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ 7-0 తెలుగు వా. 7 15 పి. చెల్లప్ప 7-45 ఘజల్ 8-0 ఆంగ్లము వా. 8-15 హిందీ వా. 8-30 ఖయాల్.

మ॥ 12-30 ధ్రువరేకి గాత్ర (వి) 12.50 మరాటి 1-0 శ్రీ పంథార్ 1-45 తెలుగు పాఠం (వి) 1-50 తెలుగు వా. 2-0 విద్యార్థుల కార్యక్రమం.

సా॥ 5-30 ఖయాల్ 5-45 ఘజల్ 6-0 సాహిత్య కార్యక్రమం (ఉర్దూ) 6-30 శాస్త్రీయ సంగీతం (వి) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ పరిగ్రామం (ప్రసంగం) 7-0 తెలుగు వా. 7-15 గ్రామసీమ—కనులా పెద్దాలా (ప్రసంగం) 7-45 కన్నడ మువ వా. 8-0 ఉర్దూ ప్రముఖుల పరిచయము—జీవన్ పతిదా 8-15 తబలా వాద్యము (వి) 8 25 పండిత్ ప్రణాధిక పురోహితి (ఆంగ్ల ప్రసంగం) 8-30 కీ5 (ఢిల్లీనుండి రిలే) 9-0 ఆంగ్లమువ వా. 9-15 ఉర్దూ వా. 9-30 పి. చెల్లప్ప 10.0 ప్రసంగవ్యవధి 10-30 ప్రసార సమాప్తి.

## న్యూయార్క్ దూది

### అక్టోబరు వాయిదాధరలు

న్యూయార్క్, సెప్టెంబరు 13. న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడు విధంగా ఉన్నవి:

| | |
|---|---|
| నేటి ప్రారంభ ధర | 84.44 |
| నేటి ముగింపు ధర | 84.46 |

దేశ భాషలందు తెలుగు లెస్స
సబ్బులందు వసంత్ సబ్బు లెస్స
విశాలాంధ్రలో నాణ్యమైన టాయిలెట్ సబ్బు తయారు చేయు ఫ్యాక్టరీ ఇది ఒక్కటి మాత్రమే.
వసంత్ సబ్బుతో
నిత్యం వసంత ఋతువే.
నాణ్యమైన సబ్బు సరసమైనధర.
వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
విజయవాడ.

మీ రక్షణ కొరకు
PANDYAN INSURANCE COMPANY LIMITED
యందు బీమా చేయండి
అగ్ని - నౌకా - ప్రమాదములు
అక్షులు మ. | రోజుకి పైగా కలదు.
హెడ్ ఆఫీసు: పాండ్యన్ బిల్డింగు, మధుర.
బ్రాంచీలు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, నాగపూరు, షోలాపూరు, బెంగుళూరు, తిరువేంద్రం, కోయంబత్తూరు, & కొచ్చిన్.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty St. Madras.